RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్ : చెరుకు ఉపేందర్ | శనివారం | 03 -02 - 2024
సంపుటి: 1 | సంచిక : 260 | పేజీలు : 4 | వెల : 5/-

## రామయ్యకు ఆరాధనం!

- 10రోజుల్లో రూ.11కోట్లకు పైగా విరాళాలు



3లో

# వేటాడుతున్న సూట్‘కేసులు’!

- బీఆర్ఎస్ నేతలపై డేగకన్ను
- అధికారులపైనా నిఘా నేత్రాలు
- అవినీతి, అక్రమాలపై నజర్
- దర్యాప్తునకు సర్కారు సిద్ధం?
- గులాబీ శ్రేణుల్లో గుబులు



హైదరాబాద్, ప్రభాతసూర్యుడు : తెలంగాణ రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. పదవి చేపట్టినప్పటి నుంచి సంయమనంతో వ్యవహరిస్తున్నట్లుగా సీఎం రేవంత్ రెడ్డి కనిపిస్తున్నారు. గతంలో ఆయనకు ఎదురైన అనుభవాలతో పదవి దక్కగానే ఆవేశ పడతారని.. బీఆర్ఎస్ నేతలపై విరుచుకుపడతారని అనుకున్నారు. కానీ రేవంత్ రెడ్డి పాలనపై మాత్రమే దృష్టి పెట్టారు. కానీ అనివార్యంగా కొన్ని విచారణలు చేపట్టాల్సి వచ్చింది. మేడిగడ్డ కుంగిపోవడంతో దానిపై విచారణను విజిలెన్స్ కు అప్పగించారు. ప్రాథమిక నివేదిక సిద్ధం అయిందని.. అందులో చాలా సంచలన విషయాలున్నాయని మీడియాకు లీక్ అయింది. ఆ తర్వాత హెచ్ఎండీఏలో చాలా కాలం చక్రం తిప్పిన శివబాలకృష్ణపై ఏసీబీ దాడుల్లో సంచలనాలు బయటపడ్డారు. అదే సమయంలో కేసీఆర్ కు అత్యంత సన్నిహితునిగా ముద్ర పడిన సోమేష్ కుమార్ పెద్ద ఎత్తున భూములు కొనుగోలు చేసినట్లుగా బయటకు వచ్చింది. వీటిపై ప్రభుత్వం దూకుడుగా వ్యవహిరంచడం లేదు. నింపాదిగానే వ్యవహరిస్తోంది. రాజకీయాల్లో కక్ష సాధింపులు అనేవి ఎప్పుడూ ఎదుర్కొనే వారికే మేలు చేస్తాయి. ఇదే చరిత్ర చెబుతోంది. జైలుకు వెళ్లిన నేతలు ముఖ్యమంత్రులు అయ్యారు. రేవంత్ రెడ్డి తెలంగాణలో కేసీఆర్ కు ప్రత్యామ్నాయంగా నిలబడ్డారంటే.. ఆయనను కేసీఆర్ అంతగా టార్గెట్ చేయబట్టే. తాను కేసీఆర్ ను ప్రత్యర్థిగా ఎంచుకోలేదని.. తననే కేసీఆర్ ప్రత్యర్థిగా ఎంచుకున్నారని రేవంత్ రెడ్డి చెబుతూంటారు. రేవంత్‌ను ఏదో చేయాలని టార్గెట్ చేయడంతో అదే ఆయనకు మేలు చేసింది. ఈ సూక్ష్మసిద్ధాంతం బాగాతెలుసు కాబట్టే రేవంత్ రెడ్డి పదవి చేపట్టగానే ఆవేశపడలేదు. అలా అని వదిలేయలేదని తాజా పరిణామాలను బట్టి అర్థమవుతుందని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. తెలంగాణలో సంచలనం సృష్టిస్తున్న ప్రతి కేసూ బీఆర్ఎస్ దగ్గరకు వెళ్తుందన్న వాదన వినిపిస్తోంది. భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్న పదేళ్లలో హైదరాబాద్ చుట్టుపక్కల జరిగిన భూ దందాలపై లెక్కలేన్ని

మిగతా 2వ పేజీలో...

# తోలు తీస్తం..

- ప్రభుత్వాన్ని పడగొతామంటే ఊరుకోం!
- సీఎం రేవంత్‌రెడ్డి పరోక్ష హెచ్చరికలు
- ఇంద్రవెల్లి సభలో ప్రతిపక్షానికి చురకలు
- దేశంలో రెండే కూటములని వెల్లడి
- కాంగ్రెస్‌లో గులాబీలకు చోటు లేదని స్పష్టం
- ఆదివాసీ ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని హామీ



హైదరాబాద్, ప్రభాతసూర్యుడు : ప్రభుత్వాన్ని పడగొడతామన్న వారిపై రేవంత్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పండబెట్టి తొక్కుతామని ఇంద్రవెల్లి తెలంగాణ పునర్నిర్మాణ సభలో హెచ్చరించారు. ఆరు నెలలే ప్రభుత్వం ఉంటుందంటున్న బీఆర్ఎస్ నేతలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మూడు నెలలకో, ఆరు నెలలకో కేసీఆర్ సీఎం అవుతారని ఎవడైనా అంటే పళ్లు రాలగోడతామని హెచ్చరించారు. ఆ ఇంటి మీద పిట్టే ఈ ఇంటి మీద వాలితే కాల్చి పడేస్తామని బీఆర్ఎస్ జంపింగ్ జిలానీలను ఉద్దేశించి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.దేశంలో రెండే రెండు కూటములు ఉంటాయని.. ఒకటి మోడీ కూటమి అని, మరొకటి ఇండియా కూటమి అని రేవంత్ వ్యాఖ్యానించారు. కానీ తమ కూటమిలోకి మాత్రం కేసీఆర్‌ను రానివ్వమని తేల్చి చెప్పారు. బీజేపీకి గానీ, బీఆర్ఎస్ గానీ 6 నుంచి 7 ఎంపీ సీట్లు వస్తే రాష్ట్రాన్ని మళ్లీ మోడీకి అమ్ముకుంటారని రేవంత్ జోస్యం చెప్పారు. మోదీ ఎవరి ఖాతాలోనైనా 15 లక్షలు వేశారా అని రేవంత్ ప్రశ్నించారు. దేశంలో రెండే రెండు కూటములు ఉంటాయని.. ఒకటి మోడీ కూటమి అని, మరొకటి ఇండియా కూటమి అని రేవంత్ వ్యాఖ్యానించారు. కానీ తమ కూటమిలోకి మాత్రం కేసీఆర్‌ను రానివ్వమని తేల్చి చెప్పారు. గత ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా వెనక్కు తగ్గలేదన్నారు. అడవి బిడ్డల ప్రాంతాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తామని చెప్పారు. ఇక్కడి నుంచే కేసీఆర్ ప్రభుత్వాన్ని

మిగతా 2వ పేజీలో...

## కరీంనగర్‌లోనే కేసీఆర్ మకాం



భారత రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణకు పదేళ్లపాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఇక తన మకాం కరీంనగర్‌కు మార్చబోతున్నారా.. అక్కడి నుంచే పార్టీని నడిపించబోతు న్నారా? ఎంపీ ఎన్నికలు అయ్యే వరకు కరీంనగర్ కేంద్రంగానే పనిచేయబోతు న్నారా? అంటే అవుననే సమాధానం వస్తోంది గులాబీ భవన్ నుంచి.

3లో



## కాంగ్రెస్‌ది అక్రమాల చరిత్ర : కిషన్ రెడ్డి

హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు : కేసిఆర్ హయాంలో సిటీ చుట్టూ పక్కల భూముల చేతులు మారాయి. వాటి మీద సమగ్రమైన విచారణ జరగాలి . కాంగ్రెస్ ది అక్రమాల చరిత్రఅని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. అందుకే ఒక్కటి రెండు రాష్ట్రాలకు పరిమితం అయ్యింది. కాంగ్రెస్ తీరు చూస్తే అవినీతికి వ్యతిరేకంగా చర్యలు తీసుకునేలా లేదు. ప్రస్తుతం బీ అర్ ఎస్ అవశ్యకత లేదు. గత పదేళ్ళలో

మిగతా 2వ పేజీలో...



## రూ.29కి కిలో!

- అందుబాటులోకి భారత్ రైస్
- త్వరలో ప్రజలకు అందించనున్న సర్కారు
- చౌకధరకే బియ్యం పంపిణీకి కసరత్తు

4లో

## బీజేపీలో చేరనున్న నాగేష్



అదిలాబాద్ జిల్లాలో బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి, మాజీ ఎంపి గొడం నాగేష్ బిజెపిలో చేరనున్నారు. ఈయన ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్,బిజెపి ఢిల్లీ పెద్దలతో రహస్యంగా మంతనాలు జరుపుతున్నట్లు సమాచారం.

3లో




## బాలక్రిష్ణ చిట్టా విప్పుతున్న ఏసీబీ

3లో

# కేటీఆర్ నియోజకవర్గంపై కాంగ్రెస్ గురి



కరీంనగర్, ప్రభాతసూర్యుడు : చేరికలపైనా కాంగ్రెస్ దూకుడు పెంచింది. ముఖ్యంగా బీఆర్ఎస్ ముఖ్య నేతలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలలో ప్రత్యేక వ్యూహంతో ముందుకు వెళ్తోంది. అందులో భాగంగా బీఅర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల నియోజకవర్గంపై మొదట గురి పెట్టింది. సిరిసిల్ల వ్యవహారాలు దగ్గర ఉండి పర్యవేక్షిస్తున్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. ఇప్పటికే అయన సమక్షంలో పలువురు బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. బీఆర్ఎస్‌కు మంచి పట్టు ఉన్న సిరిసిల్లలో కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు అధిష్టానం ఫోకస్ పెట్టింది. గత పదేళ్లుగా ఇక్కడ బీఆర్ఎస్ వరుసగా విజయాలు సాధిస్తూ బలోపేతం అయ్యింది. అంతేకాకుండా ఇక్కడి నుంచే కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయన సొంత సెగ్మెంట్‌పైనే దెబ్బకొడితే.. రాష్ట్రవ్యాప్తంగా ప్రభావం ఉంటుందని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్‌లో ఉన్న విభేదాలను తమకు అనుకూలంగా మలచుకుంటున్నారు. ఇందులో భాగంగానే ఇటీవల పదహారు మంది కౌన్సిలర్లు

మిగతా 2వ పేజీలో...

# పెద్దపల్లి ఎంపీ సీటు ఎవరికి?



కరీంనగర్, ప్రభాతసూర్యుడు : టీఆర్ఎస్‌లో పెద్దపల్లి ఎంపీ సీటుపై రాజకీయంగా ఉత్కంఠ రేపుతోంది. పెద్దపెల్లి ఎంపీ బరిలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ దిగుతారని ప్రచారం జరుగుతుంది. వెంకటేష్ నేతకు ఈసారి గెట్ గ్యారెంటీ లేదు అంటు న్నాయి పార్టీ వర్గాలు. దీంతో కొప్పుల ఈశ్వర్ కు టికెట్ ఇస్తే వెంకటేష్ పోటీ నుంచి తప్పుకుంటారు అంటున్నాయి. పెద్దపల్లి టికెట్‌ను త్వరలో ఫైనల్ చేయనుంది బీఆర్ఎస్ అధి ష్టానం. పెద్దపల్లి పార్లమెంట్ నియోజ కవర్గంలో బీఆర్ఎస్ నుంచి ఈసారి ఎవరు దిగబోతున్నారని ఆసక్తికరంగా మారింది. సిట్టింగ్ ఎంపీ అయినటువంటి వెంక టేష్ నేతకు కాకుండా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను బరిలోకి దింపబోతున్నారని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతుంది.

4లో

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com



# ఆడపిల్లల ఆత్మరక్షణ కోసం కరాటే ముఖ్యం

**ఇబ్రాహీంపట్నం -ప్రభాతసూర్యుడు :** ప్రియాంక హై స్కూల్ విద్యార్థినులను ఆత్మరక్షణలో అభివృద్ధి చేయడం కోసం కరాటే శిక్షణ ఇప్పిస్తున్న స్కూల్ యాజమాన్యం ఆడపిల్లలు సమాజంలో మగవారికీ సమానంగా ఉండాలి అని వాల్లలో ఆత్మస్థైర్యాన్ని నింపేవిధంగా కరాటే గ్రాండ్ మాస్టర్ మంకాల అశోక్ తో కరాటే శిక్షణ లో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన పిల్లలకు ప్రియారక హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు నీళ్ళభాను బాలు గౌడ్ 'నాన్ చాక్ లను విద్యార్థులకు అందజేశారు

# ధర్మపురి ఆలయంలో మంత్రి దామోదర

**జగిత్యాల, ప్రభాతసూర్యుడు :**
నవ నరసింహ క్షేత్రాలలో ఒకటైన జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీలక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కుటుంబ సమేతంగా ఉదయం స్వామి వారి అభిషేక కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# ఉపాధి హామీ పథకం ఆవిర్భావ వేడుకలు

ఇబ్రహీంపట్నం – ప్రభాత సూర్యుడు : మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 18వ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకుని శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ఉపాధిహామీ ఉద్యోగుల జెఎసి ఛైర్మన్ కందుకూరి నాగభూషణం ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ శంశాంక, అదనపు జిల్లా కలెక్టర్ ప్రతీమా సింగ్, అడిషనల్ పిడి నీరజ పాల్గొన్నారు. వేడుకలకు విచ్చేసిన అతిథులకు ఉపాధి హామీ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ కమిటీ ఛైర్మన్ కందుకూరి నాగభూషణం పుష్ప గుచ్చాలతో స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ శంశాంక, అదనపు కలెక్టర్ ప్రతీమా సింగ్, ఉద్యోగులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం కలెక్టర్ శంశాంక మాట్లాడుతూ ఉపాధి ఉద్యోగులు అంకితభావంతో పని చేసి ప్రజలకు పని కల్పించాలని అధికారులకు, ఉద్యోగులకు సూచించారు. గ్రామాల్లో ప్రతి కుటుంబానికి 100 రోజుల పని కలిపించడంతోపాటు, నీటి నిలువ చేసే పనులకు ప్రధాన్యతను ఇస్తూ, భూగర్భ జలాలు పెంపొందిచాలని ఉద్యోగులకు సూచించారు. ఈ వేడుకల్లో ఉపాధి హామీ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ కమిటీ ఛైర్మన్ కందుకూరి నాగభూషనం, ప్రధాన కార్యదర్శి తిరుపతాచారీ, ఏవో శారద, సూపరిటెండెంట్ ప్రసాద్, హెచ్ఆర్ మేనేజర్ సంపత్, ఉద్యోగ సంఘ నాయకులు శివశంకర్, వెంకట్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.





# చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

## ఎస్ఐ మైబెల్లి

**ఇబ్రహీంపట్నం - ప్రభాత సూర్యుడు:** తెలంగాణ ట్రిబల్ వెల్ఫేర్ అప్గ్రేడెడ్ రెసిడెన్షియల్ జూని యర్ కాలేజీలో 8 నుండి 10వ తరగతి వరకు బాయ్స్ చేంజ్ ఫర్ ప్రోగ్రాము నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎస్సై మై బెల్లి మాట్లాడుతూ చదువుకునే దశ నుండే చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, మైనర్ అమ్మాయిలతో చెడుగా ప్రవర్తిస్తే కేసులు నమో దైతాయని, సైబర్ నేరాలపై అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బ్రహ్మచారి, హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, మహిళా కానిస్టేబుల్ మీనా కుమారి, పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ది అక్రమాల చరిత్ర : కిషన్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..
అభివృద్ధికి బదులు ప్రజల ఆత్మ గౌరవం ను బీ అర్ ఎస్ దెబ్బ తీసింది. దేశ అబివృద్ధి కోసం బీజేపీ లో చేరాలని అన్ని వర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. రానున్న రోజుల్లో బీ అర్ ఎస్, కాంగ్రెస్ కు వ్యతిరేకంగా ప్రజలను సంఘటితం చేసి వారి బండారం బయట పెడతామని అన్నారు. మేము ఏ పార్టీతో కలవాల్సిన అవసరం లేదు. కాంగ్రెస్ సెక్రెటరీ గా ఉన్న అంకిరెడ్డి సుధీర్ రెడ్డి బీజేపీ లో చేరారు. ఫిబ్రవరి మొత్తం గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు బీజేపీ లో చేరికలు ఉంటాయి. చేరికలకు సంబంధించిన కార్యాచరణ రూపొందిస్తున్నాం. సిఆర్ కుటుంబం మీద కోపం తో కాంగ్రెస్ కి ఓటేశారు. కాంగ్రెస్ గెలవలేదు .. బీ అర్ ఎస్ ను ఓడించారు. కాంగ్రెస్స్ గెలిచిన సమస్యలు పరిష్కారం కావని అన్నారు.



# తోలు తీస్తం..

మొదటిపేజీ తరువాయి..
దించేస్తామని సమర శంఖారావాన్ని పూరించామని చెప్పారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కొందరి చేతల్లో బందీ అయిందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆదివాసీల బిడ్డలను ఆదుకుంటామని తెలిపారు. ఆదివాసీలను ఆదుకునేందుకు గత ప్రభుత్వం ప్రయత్నించింది లేదన్నారు. తన కుటుంబానికి ఉద్యోగాలు తప్ప అమరవీరులను, ఈ రాష్ట్ర యువతను కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పట్టించుకోలేదన్నారు. ఈ తెలంగాణ రాష్ట్రం ఎవరి చేతుల్లో భద్రంగా ఉంటుందో ఇప్పటికైనా ఆలోచించమని రేవంత్ రెడ్డి కోరారు. పదిహేను రోజుల్లో పదిహేను వేల కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేస్తామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడు వేల స్టాఫ్ నర్స్ పోస్టులను భర్తీ చేశామని చెప్పారు. ఆదిలాబాద్‌ను దత్తత తీసుకుని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. హెలికాప్టర్ నుంచి చూస్తే ఎడారిలా కనిపిస్తుందన్నారు. సాగునీటి ప్రాజెక్టులు కట్టే బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుందన్నారు. పార్లమెంటు స్థానాలు బీఆర్ఎస్ కు ఎన్ని ఇచ్చినా మోదీకి అమ్ముకున్నారని, మళ్లీ ఇస్తే అదే జరుగుతుందని రేవంత్ రెడ్డి అన్నారు. మోదీ దగ్గర గులాంగిరీ చేయడానికే రేవంత్ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ప్రజల వద్దకు వస్తున్నారని రేవంత్ అన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించాలన్నారు. 10 సంవత్సరాలుగా స్టాఫ్ నర్సు పోస్టులనే భర్తీ చేశారా. బిల్లా రంగాలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా 15 రోజుల్లో 15 వేల కానిస్టేబుల్ ఉద్యోగాలను భర్తీ చేస్తాం. కవిత ఎంపీగా ఓడిపోతే



ఎమ్మెల్సీని చేసినప్పుడు అశోక్ నగర్, ఆర్టీసీ క్రాస్ రోడ్డులో విద్యార్థులు గుర్తురాలేదా అని మండిపడ్డారు. త్వరలోనే లక్ష మంది మహిళలకు రూ. 500 కే గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రియాంక గాంధీ చేతుల మీదుగా ప్రారంభిస్తాం. ఇది ప్రజలకోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వం. గద్దర్ ఉసురుతగిలి పోయారు. 'దళిత గిరిజన దండోరా సభ'ను ఇక్కడే నిర్వహించుకున్నామని సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇంద్రవెల్లి మట్టికి గొప్పతనం ఉందన్నారు. ఇక్కడ వేసే అడుగులో పోరాట పటిమ ఉందన్నారు. చరిత్ర పుటలో పౌరుషం గురించి చర్చించాలంటే రాంజీగోండ్ గురించి ప్రస్తావించాలని చెప్పారు. రాంజీగోండ్ పోరాట స్ఫూర్తిని ఆర్శంగా తీసుకున్నాని రేవంత్ తెలిపారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం వెనుకబడ్డ ఆదిలాబాద్ ను దత్తత తీసుకుంటామని సిఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.అందులో భాగంగానే శుక్రవారం రూ 60 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని వెల్లడించారు. ఆదివాసీ ప్రాంతాన్ని అభివృద్ధివైపు నడిపించే బాధ్యత తీసుకుంటామని పేర్కొన్నారు. గూడేలకు రోడ్లు, నాగోబా ఆలయ అభివృద్ధి పనులను ప్రారంభించామన్నారు.



# కేంద్రమంత్రిని కలిసిన బీఆర్ఎస్ ఎంపీలు

**ప్రభాతసూర్యుడు, స్టేట్‌బ్యూరో :** పార్లమెంట్ ఆవరణలో బీఆర్ఎస్ ఎంపిలు కేంద్ర జల వనరుల శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షేఖావత్ ను కలిసారు. బీఆర్ఎస్ లోక్ సభ ఫ్లోర్ లీడర్ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ కృష్ణా నది యాజమాన్య బోర్డు తీసుకునే నిర్ణయాల వలన రాష్ట్రానికి కలిగే నష్టాల గురించి మేము కేంద్ర మంత్రికి విన్నవించామని అన్నారు. ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు ఒప్పుకున్నయి అని కేంద్ర మంత్రి చెప్పారు..కేఆర్ఎంబీ తీసుకునే నిర్ణయం వలన రాష్ట్రానికి అన్యాయం జరుగుతుందని మేము మరోసారి వివరించాం.అయినా ఇరు రాష్ట్రాలు ఒప్పుకున్నాక ఇదేందీ అని కేంద్ర మంత్రి మమ్ములనే ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వలన తెలంగాణ ప్రజలు నష్ట పోతారు. కృష్ణ బేసిన్ లో ఉన్న జిల్లాల రైతన్నలు తీవ్రంగా నష్టపోతారని మేము స్పష్టం చేశామని అన్నారు.భవిష్యత్ లో దీనిపై పెద్ద ఎత్తున పోరాటం చేస్తాము...రేపు పార్లమెంట్ లో కూడా ఈ విషయాన్ని లేవనెత్తుతామని అన్నారు. పార్లమెంట్ లో కృష్ణా నది యాజమాన్య బోర్డుకు ప్రాజెక్టు ల అప్పగింతపై మేము చర్చకు లేవనెత్తుతమని అన్నారు.

# వేటాడుతున్న సూట్‘కేసులు’!

మొదటిపేజీ తరువాయి..
ఆరోపణలు ఉన్నాయి. స్వయంగా రేవంత్ రెడ్డి ఎన్నో ఆరోపణలు చేశారు. కోర్టుల్లో కేసులు వేశారు. ఇప్పుడు రేవంత్ సీఎం అయ్యారు. ఆరోపణలు ఇప్పుడు చేయడం లేదు. మెల్లగా ఎక్కడ నొక్కితే భూదందాలన్నీ బయటకు వస్తాయో అక్కడ నొక్కుతోంది ప్రభుత్వం. హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ అరెస్ట్ తర్వాత వ్యవహారంలో భూదందాలు అన్నీ ఎవరి కేంద్రంగా నడిచాయో వారి దగ్గరకు కేసులు చేరుతున్న సూచనలు కనిపిస్తున్నాయని అంటున్నారు. అందుకే ఇదంతా వ్యూహాత్మకంగా రేవంత్ అమలు చేస్తున్న వ్యూహంగా భావిస్తున్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల ఔటర్ రింగ్ రోడ్ చుట్టూ వేల ఎకరాల్లో అవకతవకలు జరిగాయని చాలా కాలంగా తెలంగాణ ప్రతిపక్ష నేతలు ఆరోపణలు చేస్తూ వస్తున్నారు. సరైన సౌకర్యాలు లేకపోయిన హైరైజ్ అపార్టుమెంట్లకు అనుమతులు ఇవ్వడం దగ్గర్నుంచి ఎన్నో అవకతవకలు జరుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వం మారగానే అన్నింటి లెక్క సరి చేస్తారని అనుకున్నారు . చేస్తున్నారు కూడా. కానీ ఎవరూ ఊహించని రీతిలో. కక్ష సాధింపు అనే ఆరోపణలు రాకుండా కింది స్థాయి నుంచి ఏం జరిగిందో బయటకు తీసుకంటూ వస్తున్నారు. అందులో భాగంగానే హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణను మొదట పట్టేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపార సామ్రాజ్యంలో శివబాలకృష్ణ గురించి తెలియని వారు ఉండరు. ఆయన లీలలు అన్నీ ఇన్ని కావు. ఆయన అరెస్టుతో ఒక్కొక్కటి బయటకు వస్తోంది. ధరణిని అడ్డం పెట్టుకుని చేసిన దందాలో భూముల్ని ఇష్టం వచ్చినట్లుగా సొంతానికి రాసుకోవడం.. రాజకీయ నేతలకు కావాల్సినట్లుగా చేయడం వంటివి చేశారన్న ఆరోపణలు కాంగ్రెస్ నేతలు చేశారు. కేసీఆర్ కు అత్యంత సన్నిహితుడిగా ముద్ర పడిన, ధరణి విషయంలో అన్నీ తానై వ్యవహరించిన సోమేష్ కుమార్ వ్యవహారం వెలుగులోకి వస్తోంది. రెరా సెక్రెటరీగా బాలకృష్ణ ఉన్న సమయంలో ఛైర్మన్‌గా సోమేష్ కుమార్ ఉన్నారు. ఆ సమయంలోనే యాచారంలో 25 ఎకరాలు సోమేష్ భార్య గ్యాన్ ముద్ర పేరుతో రిజిస్టర్ అయినట్లు అధికారులు గుర్తించారు. యాచారంలోని సర్వే 249, 260లోని వ్యవసాయ భూమి సోమేష్ కుమార్ భార్య పేరుపై రిజిస్టర్ అయినట్లు తెలుస్తోంది. దీంతో ఈ ల్యాండ్‌పై ఏసీబీ వివరాలు సేకరించే పనిలో పడింది. బాలకృష్ణతో లాభాలు పొందిన అధికారుల చిట్టాను ఏసీబీ బయటకు తీస్తోంది. సోమేష్ కుమార్‌కు 25 ఏకరాల భూమి ఎలా వచ్చిందన్న దానిపై ఏసీబీ దర్యాప్తు చేపట్టింది. యాచారం మండలం కొత్తపల్లి రెవెన్యూ పరిధిలో ఈ భూమి ఉంది. ఇక్కడ ఎకర భూమివిలువ రూ.3 కోట్లుగా ఉంది. అంటే ఆ భూమి విలువ రూ.75 కోట్లు. అయితే ఈ భూమి సోమేష్ కుమార్‌కు ఎలా వచ్చిందో తెలియడం లేదు. ఖాతా నంబర్ 5237 అనే నంబర్ ఎలా వచ్చిందో ఎవరికి అర్థం కావడం లేదు. పైగా ఈ భూములను సేల్ డీడ్ ద్వారా కొనలేదు. సాదాబైనామా ద్వారా భూమి కొన్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ వెబ్ సైట్ లో ఎన్ కంబరెన్స్ సర్టిఫికేట్ కోసం చేస్తే కనిపించడం లేదు. కానీ సరైన పద్ధతిలోనే భూమిని కొనుగోలు చేసినట్లు సోమేష్ కుమార్ చెబుతున్నారు. తనకున్న ఇళ్లు అమ్మి స్థలం కొనుగోలు చేసినట్లు పేర్కొంటున్నారు. ఎకరం రెండు లక్షలకే కొనుగోలు చేసినట్లుగా రికార్డులు చెబుతున్నాయి. ఈ ఆర్థిక లావాదేవీల గురించి మొత్తం బయటకు లాగే అవకాశం కనిపిస్తోంది. నిజానికి శివబాలకృష్ణ చిన్న చేపనని కాంగ్రెస్ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గతంలో జరిగిన భూ లావాదేవీలు.. ఇతర అంశాలపై సమగ్ర సమాచారం ఉన్న కాంగ్రెస్ పెద్దలు కింది స్థాయి నుంచి నరుక్కుంటూ వస్తున్నారని అంటున్నారు. మొత్తంగా కేసులు.. వ్యవహారాలు రాబోయే రోజుల్లో తెలంగాణ రాజకీయాల్లో సంచలనంగా మారే అవకాశం ఉంది.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# బిజేపీలో చేరనున్న నాగేష్



**ఆదిలాబాద్ - ప్రభాతసూర్యుడు :** అదిలాబాద్ జిల్లా లో బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి, మాజీ ఎంపి గొడం నాగేష్ బిజెపి పార్టీలో చేరనున్నారు. ఈయన ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్,బిజెపి ఢిల్లీ పెద్దలతో రహస్యంగా మంతనాలు జరుపుతున్నట్లు సమాచారం. నాగేష్ కు బిజెపి నుండి అదిలాబాద్ ఎంపీ టికెట్ ఇస్తే బిజెపి పార్టీలో చేరుతున్నట్లు సమాచారం. పార్టీలో ఈనెల 8 వ తేదీన తన 40 మంది అనుచరులతో ఢిల్లీ బిజెపి జాతీయ అధ్యక్షుడు సమక్షంలో చేరనున్నారు. నాగేష్ కు అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ మద్దతుతో బిజెపి పార్టీ చేరనున్నారు. గత ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ నుండి గోడం నాగేష్ పోటీ చేయగా బిజెపి అభ్యర్థి సోయం బాపురావు చేతిలో ఓడిపోయారు.



# రామయ్యకు ఘనమైన ఆరాధనం!

- 10రోజుల్లో రూ.11కోట్లకు పైగా విరాళాలు
- శ్రీవారి హుండీతో పోటీ పడుతున్నశ్రీ రాముడు

**అయోధ్య, ప్రభాతసూర్యుడు :** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రాములవారి గుడికి రికార్డు స్థాయిలో ఆదాయం సమకూరింది. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి హుండీ ఆదాయంతో శ్రీ రాముడు పోటీ పడుతున్నాడని భక్తులు అంటున్నారు. జనవరి 22న ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా రాములవారి ప్రాణ ప్రతిష్ఠ జరగ్గా.. గడిచిన 10 రోజుల్లో వచ్చిన ఆదాయం రికార్డు నెలకొల్పింది.గత నెల 22 నుంచి ఫిబ్రవరి 1 వరకు 25 లక్షల మంది భక్తులు రామచంద్రుడిని దర్శించుకున్నట్లు అయోధ్య రామ జన్మ భూమి ట్రస్ట్ తెలిపింది. ఆలయానికి ఇప్పటివరకు రూ.11 కోట్లకుపైగా విరాళాలు సమకూరాయని ట్రస్ట్ వెల్లడించింది.హుండీల్లో రూ.8 కోట్లు, చెక్కులు, ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా రూ.3 కోట్ల 50 లక్షలు విరాళాలు వచ్చాయన్నారు. దేవాలయ ప్రాంగణంలో భక్తులు కానుకలు ఇచ్చేందుకు 4 హుండీలను ఏర్పాటు చేశారు. నడకమార్గంలో వీటిని ఏర్పాటు చేశారు. ఇవే కాకుండా డిజిటల్ విరాళాలు అందించేందుకు 10 కంప్యూటరైజ్డ్ కౌంటర్లు ఉన్నాయి. చెక్కులు, ఇతర ఆన్‌లైన్ చెల్లింపు పద్ధతుల ద్వారా కానుకలు సమర్పించవచ్చు.11 మంది బ్యాంకు ఉద్యోగులు, ముగ్గురు ఆలయ ట్రస్టు సిబ్బందితో సహా 14 మంది హుండీ కానుకలు లెక్కించారు. ఈ ప్రక్రియ పటిష్ట భద్రత మధ్య జరిగింది. చలిగాలులు తగ్గడంతో అయోధ్యకు రాబోయే భక్తుల సంఖ్య మరింతగా ఉంటుందని తద్వారా వచ్చే ఆదాయం కూడా పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అందుకు తగినట్లు ఏర్పాట్లు చేస్తున్నారు.

నాన్‌స్టాప్ విమాన సేవలు..

యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా కలిసి ఇటీవల స్పైస్ జెట్ విమాన సేవల్ని ప్రారంభించారు. దర్భంగా, అహ్మదాబాద్, చెన్నై, జైపుర్, పట్నా, ఢిల్లీ, ముంబయి, బెంగళూరు నుంచి అయోధ్యకు వచ్చే భక్తులకు స్పైస్ జెట్ నాన్ స్టాప్ సేవల్ని అందించనుంది.

# కరీంనగర్‌లోనే కేసీఆర్ మకాం



**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :** భారత రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణకు పదేళ్లపాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఇక తన మకాం కరీంనగర్‌కు మార్చబోతున్నారా.. అక్కడి నుంచే పార్టీని నడిపించబోతున్నారా? ఎంపీ ఎన్నికలు అయ్యే వరకు కరీంనగర్ కేంద్రంగానే పనిచేయబోతున్నారా? అంటే అవుననే సమాధానం వస్తోంది గులాబీ భవన్ నుంచి. అసెంబ్లీ ఎన్నికల్లో పరాభవం నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటాలని బీఆర్ఎస్ చూస్తోంది. ఈ ఎన్నికల్లో కూడా గత సీట్లకన్నా తగ్గితే పార్టీ ఉనికే ప్రశ్నార్థకం అవుతుందని గులాబీ నేతలు గుబులుగా ఉన్నారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ వ్యూహాత్మకంగా తన మకాం ఉత్తర తెలంగాణకు మార్చాలని చూస్తున్నట్లు తెలుస్తోంది.కరీంనగర్ ఉద్యమాల గడ్డ. బీఆర్ఎస్‌కు కంచుకోట. 2014, 2018 ఎన్నికల్లో 13 స్థానాలు ఉన్న ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 12 బీఆర్ఎస్ గెలిచింది. కానీ 2023లో కాంగ్రెస్‌కు 13 స్థానాల్లో 10 చోట్ల ఓడిపోయింది. కేవలం జగిత్యాల, కరీంనగర్, హుజూరాబాద్‌లో విజయం సాధించింది. ఈ నేపథ్యంలో కేసీఆర్ లోక్‌సభ ఎన్నికల్లో పార్టీని కరీంనగర్ నుంచే నడిపించాలని చూస-్తున్నారు.ప్రస్తుతం కరీంనగర్‌తోపాటు ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో బీజేపీ బలంగా ఉంది. కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్, నిజామాబాద్ ఎంపీగా అర్వింద్, ఆదిలాబాద్ ఎంపీగా సోయం బాపూరావు ఉన్నారు. ఈ ముగ్గురూ వచ్చే ఎన్నికల్లో పోటీ చేయడం ఖాయమంటున్నారు. మ-రోవైపు ఈ మూడు పార్లమెంట్ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ బలహీనంగా ఉంది. ఈ నేపథ్యంలో ఈ మూడు స్థానాల్లో బీఆర్ఎస్‌ను బలోపేతం చేయడంతోపాటు బీజేపీని ఓడించాలని కేసీఆర్ భావిస్తున్నారు. అందుకోసమే తన మకాం కరీంనగర్‌కే మార్చాలనుకుంటున్నారు. తద్వారా ఉత్తర తెలంగాణలో బలపడుతున్న బీజేపీని దెబ్బతీయాలని చూస్తున్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో నిజాబాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఆరు నియోజవర్గాల్లో బీజేపీ గెలిచింది. దీంతో కేసీఆర్ బీజేపీనే టార్గెట్‌గా పెట్టుకున్నట్లు తెలుస్తోంది.కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత తన ఫాంహౌస్‌లో కాలుజారి పడ్డారు. తుంటి ఎముక విరగడంతో సర్జరీ కూడా అయింది. ప్రస్తుతం ఆయన కోలుకుని చేతికర్ర సహాయంతో నడుస-్తున్నారు. ఫిబ్రవరి 1న ఎమ్మెల్యేగా అసెంబ్లీలో ప్రమాణం చేశారు. ఈ నేపథ్యంలో త్వరలోనే కేసీఆర్ కరీంనగర్‌కు వస్తారని తెలుస్తోంది. ఈమేరకు ఉత్తర తెలంగాణ భవన్‌లో మార్పులు చేస-్తున్నారు. తీగలగుట్టపల్లిలోని భవనంలో కేసీఆర్ ఉండేందుకు అనుగుణంగా మార్పులు చేశారు. తుంటి ఎముక ఆపరేషన్ నేపథ్యంలో భవనంలో లిఫ్ట్ కూడా ఏర్పాటు చేశారు. మంచి రోజులు చూసుకుని కేసీఆర్ తన మకాం కరీంనగర్‌కు మారుస్తారని తెలుస్తోంది.

# కేటీఆర్ నియోజకవర్గంపై కాంగ్రెస్ గురి

మొదటిపేజీ తరువాయి..

క్యాంపుకి వెళ్ళారు. అయితే వారిని ఒప్పిం చి మళ్ళీ సిరిసిల్లకు తీసుకువచ్చారు కొంత మంది బీఆర్ఎస్ నేతలు. కానీ సిరిసిల్ల మున్సిపాలిటీలో అవిశ్వాసం భయం ఇంకా వీడలేదు. దీని వెనక కాంగ్రెస్ ఉన్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి జిల్లాకు చెందిన పొన్నం ప్రభాకర్‌కు ఈ సెగ్మెంట్ నేతలతో మంచి సంబంధాలు ఉన్నాయి. ముందుగా సెకండ్ క్యాడర్ నేతలను కాంగ్రెస్ కండువా కప్పించే ప్రయత్నం చేస్తున్నారు. పొన్నం ప్రభాకర్ సమక్షంలో ముస్తాబాద్ జడ్పీటీసీతో పాటుగా పలువురు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. మిగతా మండలాలకు సంబంధించిన నేతలతో కూడా పొన్నం సమావేశం నిర్వహిస్తున్నారు. కేటీఆర్‌ను టార్గెట్ చేస్తే బీఅర్ఎస్ పార్టీ బలహీనపడుతుందని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. ఇప్పటికే కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపైనా తీవ్రమైన విమర్శలు చేస్తున్నారు. ఎన్నికల హామీలను గాలికి వదిలేసి కాంగ్రెస్ రాజకీయాలు చేస్తోందని ఆరోపణలు చేస్తున్నారు. కేటీఆర్‌ను నైతికంగా దెబ్బ తీయాలంటే ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్లలోనే చేరికలను వేగవంతం చేయాలని కాంగ్రెస్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పార్టీను విస్తరించడంలో దృష్టి పెట్టారు. భూ కబ్జాదారులు, ప్రభుత్వ భూములను అక్రమించిన వారిపైనా వెంటనే చర్యలు తీసుకోవా లంటూ సంబంధిత అధికారులకు అదేశాలు జారీ చేశారు. గతం లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన నేతలపైనా భూకబ్జా ఆరోపణలు వచ్చాయి. వీటిపైనా వెంటనే విచారణ చేపట్టాలని సమీక్ష సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అదే విధంగా కరీంనగర్‌లో భూఆక్రమణలకు పాల్పడిన కార్పొరేటర్ లను అరెస్టు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. మొత్తానికి ఈ నెల రోజులలో సిరిసిల్లలో రాజకీయ పరిణామాలు వేగంగా మారనున్నాయి. పోరాటం చేయడానికి సిద్ధంగా ఉండాలని.. ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు కల్పించినా.. ముందుకు సాగాలని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రజలు ఇప్పుడు స్వేచ్ఛగా ఉన్నారని, గతంలో మంత్రి సిరిసిల్లకు వస్తే చాలామందిని అరెస్టు చేసేవారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలు చూసి.. కొంతమంది బీఆర్ఎస్ నేతలు తమ పార్టీలోకి వస్తున్నారని చెబుతున్నారు.

# బాలక్రిష్ణ చిట్టా విప్పుతున్న ఏసీబీ

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :** ఊఓఅం మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ ఆస్తుల చిట్టా విప్పుతుంది ఏసీబీ. మూడో రోజు విచారణలో వెలుగులోకి ఆసక్తికర విషయాలు బయటకు వచ్చాయి. శివబాలకృష్ణ భార్య బంధువు భరత్ పేరుపై 3 లాకర్‌లు గుర్తించారు. ఆ మూడు లాకర్‌లను ఇవాళ ఓపెన్ చేయనుంది ఏసీబీ. శివబాలకృష్ణ బినామీలకు 2 నెలల క్రితం హోండాసిటీ కార్లను గిఫ్ట్‌గా ఇచ్చినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. ఈ విషయంపై ఏసీబీ లోతుగా విచారిస్తోందివాస్తవానికి కస్టడీలో మొదటి రోజు ఏసీబీ అధికారులకు శివబాలకృష్ణ సహకరించలేదు. దీంతో తమ దగ్గర ఉన్న ఆధారాలను శివబాలకృష్ణ ముందు ఉంచి ప్రశ్నలవర్షం కురిపించింది ఏసీబీ. దీంతో రెండో రోజు శివబాలకృష్ణ నోరు విప్పాడు. అధికారులు అడిగిన ప్రశ్నలకు కొద్దికొద్దిగా సమాధానాలు చెబుతున్నాడు. శివబాలకృష్ణ బినామీలపై ఉన్న ఆస్తుల గురించి ఆరాతీస్తోంది ఏసీబీ. రెండు ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థల్లో పెట్టుబడులతో పాటు బినామీల పేరు మీద పెద్ద మొత్తంలో ఆస్తులను కూడబెట్టినట్లు గుర్తించారు. శివబాలకృష్ణ ఇంట్లో దొరికిన డాక్యుమెంట్లపై ఆరా తీస్తున్నారు.శివబాలకృష్ణకు చెందిన 8 బ్యాంకు లాకర్లు, ఆయన బినామీలు, పెట్టుబడులపై ఆరా తీస్తోంది ఏసీబీ. ఇల్లీగల్ లేఅవుట్ అనుమతులు, టెక్నికల్ అనుమతులు, రియల్ ఎస్టేట్ సంస్థలకి పర్మిషన్స్ వంటి వాటిపై ఆరా తీస్తోంది. శివబాలకృష్ణకు రెండు ప్రముఖ[్న్నా] కంపెనీలతో సంబంధాలు ఉన్నట్లు గుర్తించి వాటిపై ప్రశ్నల వర్షం కురిపిస్తోంది. సత్య డ మూర్తితో ఉన్న లింక్స్ పై విచారిస్తోంది.శివ బాలకృష్ణ అవినీతిలో మరో కోణంపై అధికారులు కూపీ లాగుతున్నారు. ఈయన అవినీతి వెనక ఎవా అధికారి పాత్ర ఉన్నట్లు ంఅః అనుమానం వ్యక్తం చేస్తోంది. దీనికి సంబంధించి వివరాలు సేకరించే పనిలో పడ్డారు దర్యాప్తు సంస్థ అధికారులు

# మహిళలకు రేవంత్ గుడ్ న్యూస్



**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :** పార్లమెంట్ ఎన్నికల వేళ.. ఆరు గ్యారంటీలపై ఫోకస్ పెట్టారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. కాంగ్రెస్గ్యారంటీలన్నింటిలోనూ మహిళలకే పెద్దపీట వేయాలని నిర్ణయించారు. గ్యారంటీల అమలులో స్వ-యం సహాయక సంఘాల భాగస్వామ్యం ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇప్పటికే ఉచిత బస్సు, ఆరోగ్యశ్రీ పెంపు అమలు చేసిన సర్కార్.. ఎన్నికల ముందే మరో రెండు పథకాలు అమలు చేసేందుకు ప్రణాళికలు రచిస్తోంది.స్వయం సహాయక సంఘాలపై స్పెషల్ ఫోకస్ పెట్టిన సీఎం రేవంత్. సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు పునరుజ్జీవం పోయాలని నిర్ణయించారు. విద్యార్థులు, పోలీసులకు ఇచ్చే యూనిఫాంలను కుట్టించే పని వారికి అప్పగించాలని.. మండలాలు, జిల్లా కేంద్రాల్లో మహిళలకు కుట్టుమిషన్ల శిక్షణ ఇవ్వాలని అధికారులకు సూచించారు. స్వ-యం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను గత పాలకులు నిలిపివేశారని.. ఇకపై అలా జరగకుండా చూడాలని ఇప్పటికే ఆదేశించారు సీఎం. వడ్డీలేని రుణాలకు కేంద్ర పథకాలతో లింక్ చేయాలని.. స్త్రీ శక్తికి బీఆర్కే భవన్‌లో ఆఫీసు స్పేస్ ఇవ్వాలన్నారు రేవంత్. నెల నెలా ఉపాధి ఉండేలా కొత్త మార్గాల అన్వేషణ మొదలు పెట్టాలని అధికారులకు సూచించారు. స్వయం సహా-యక సంఘాల మహిళలందరికీ ఉపాధి కల్పించడంతో పాటు ఆర్థికంగా బలోపేతం అయ్యే కార్యక్రమాలు చేపట్టాలన్నారు సీఎం రేవంత్.

# చేగొమ్మ సొసైటీ ఉద్యోగి పై కేసు నమోదు, తొలగింపు


**ఖమ్మం, ప్రభాతసూర్యుడు :** ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం చేగొమ్మ ప్రాధమిక సహకార సంఘం స్టాప్ అసిస్టెంట్ బాలబోయిన రమేష్ ని ఉద్యోగం నుండి తొలగించారు. ఆయన సొసైటీలో ఉద్యోగం చేస్తూ పంచాయితీ ఎన్నికల్లో జీళ్లచెర్వు వార్డు సభ్యునిగా ఎన్నికైయారు. ఉన్నతాధికారులు సంఘ సభ్యుల ఫిర్యాదుతో విచారణ నిర్వహించారు.
రమేష్ 2015లో తాత్కాలిక నియామక పద్దతిలో ఉద్యోగంలో జాయిన్ అయ్యారు. 2019లో రమేష్ ని ప్రభుత్వం రెగ్యులర్ చేయటంతో రెగ్యులర్ ఉద్యోగిగా విధులు నిర్వహించారు. రమేష్ ఇప్పటివరకు తీసుకున్న 7లక్షల జీతబత్యాలు రికవరీ చేయాలని సొసైటీ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. రమేష్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని సొసైటీ అధికారులకు సీఈవో ఆదేశాలు జారిచేసారు.

# నారాయణఖేడ్ మున్సిపాలిటీ హస్తగతం

**మెదక్, ప్రభాతసూర్యుడు :** నారాయణ్ ఖేడ్ మునిసిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. అవిశ్వాస పరీక్షలో నెగ్గి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంది. అవిశ్వాసానికి చైర్మన్,బీఆర్ఎస్ కౌన్సిలర్లు హాజరు కాలేదు. 10 మంది కౌన్సిలర్లు, 2 ఎక్స్ అఫిషియో ఓట్లతో కాంగ్రెస్ అవిశ్వాస పరీక్షలో నెగ్గింది. మున్సిపల్ చైర్మన్ గా అనంద్ సురేష్ షెట్కార్, వైస్ చైర్మన్ గా శంకర్ లను ఎన్నుకునే అవకాశం వున్నట్లు సమాచారం



RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com



## డబ్బుల కోసం ఉత్తుత్తి పెళ్లిళ్లు!

ప్రభాతసూర్యుడు, స్టేట్‌బ్యూరో : ఉత్తర్‌ప్రదేశ్ లోని బలియా జిల్లాలో సామూహిక వివాహ వేడుక పథకం ద్వారా అందజేస్తున్న రూ.51 వేల సొమ్మును కాజేసేందుకు దళారులతో కొంతమంది అధికారులు చేతులు కలిపారు. ఆ మేరకు జనవరి 25న బలియా జిల్లా మనియర్ పట్టణ కళాశాలలో నిర్వహించిన ప్రభుత్వ సామూహిక పెళ్లిళ్ల కార్యక్రమానికి నకిలీ వధూవరులను తీసుకువచ్చారు. అవివాహితులు, పెళ్లయిన యువతీ యువకులకు డబ్బు ఆశగా చూపించడంతో ఒప్పందం ప్రకారం వీరంతా ఉత్తుత్తి పెళ్లిళ్లు చేసుకున్నారని తెలిసింది. వైరల్ అవుతున్న వీడియోల్లో ఎదురుగా వరుడు లేకుండా అమ్మాయిలు మెడలో కళ్యాణమాలను వేసుకుంటున్న దృశ్యాలు అందరినీ షాక్ అయ్యేలా చేశాయి.. దీంతో యూపీ సంక్షేమ శాఖ మంత్రి అసీమ్ అరుణ్ విచారణకు ఆదేశించారు. 8 మంది అధికారులపై కేసు నమోదు చేసిన పోలీసులు.. దర్యాప్తు చేపట్టారు. అయితే, ఈ నకిలీ పెళ్లిళ్లు చేసుకున్న వారికి ఇంకా నిధులు విడుదల చేయలేదని తెలుస్తోంది.

# సంపాదకీయమ్..

## నాడు అయోధ్య .. నేడు జ్ఞానవాపి

ప్రస్తుతం జ్ఞాన వాపి కేసు విషయంలోనూ అలాంటి పరిణామాలు జరుగుతున్నాయని.. త్వరలో ఇక్కడ కూడా అయోధ్య లాంటి నిర్మాణాన్ని చూస్తామని.. కాశీ విశ్వనాథుడి కోసం నంది ఆత్రుతగా ఎదురు చూస్తున్నదని హిందూ సంఘాలు అంటున్నాయి ఇప్పటికే అయోధ్య లో రామ మందిరం నిర్మాణమైంది. బాల రాముడు ప్రాణ ప్రతిష్ట చేసుకున్నాడు. ఇది మరవకముందే మరో వివాదాస్పద మసీదు జ్ఞానవాపి కేసు విషయంలో బుధవారం సంచలనం నమోదయింది. ఈ మసీదుకు సంబంధించి హిందూ సంఘాలు చెబుతున్నట్టే కోర్టు తీర్పు ఇవ్వడం సంచలనం కలిగిస్తోంది. ఇదివరకే ఏఎస్ఐ సర్వే నివేదికలో ఆశ్చర్యపోయే నిజాలు బయటికి వచ్చాయి. తాజాగా జ్ఞానవాపీ మసీదులో హిందువులు పూజలు చేసుకోవచ్చని బుధవారం వారణాసి కోర్టు తీర్పు ఇవ్వడంతో ఒక్కసారిగా సంచలనం నమోదయింది. అంతేకాదు ఆ మసీదులో పూజలకు వెంటనే ఏర్పాటు చేయాలని కోర్టు ఆదేశించడం విశేషం. ఇప్పటివరకు సీజ్ చేసిన పది సెల్లార్లలో హిందూ దేవతలకు సంబంధించిన ప్రతిమలకు పూజలు చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని పేర్కొంది.వారణాసి కోర్టు తీర్పు నేపథ్యంలో పూజలు ప్రారంభిస్తామని కాశి విశ్వనాథ్ ట్రస్ట్ ప్రకటించింది. కోర్టు తీర్పు నేపథ్యంలో హిందువుల తరపు న్యాయవాది విష్ణు శంకర్ జైన్ ఈ కేసు పై స్పందించారు. "కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. వారణాసి కోర్టు అత్యంత చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చింది.. ఇది హిందువులకు శుభదినం." అని పేర్కొన్నారు. ప్రభుత్వ సమ్మతి కోసం తాము ఆర్డర్ కాపీని జిల్లా మెజిస్ట్రేట్ కి పంపామని వివరించారు. కోర్టు తీర్పు నేపథ్యంలో ఏడు రోజుల్లో పూజలు ప్రారంభమవుతాయని.. అక్కడ సెల్లార్లలో ఏర్పాటు చేసిన హిందూ ప్రతిమలకు సంబంధించి ఎలా పూజలు చేయాలో కాశి విశ్వనాథ ఆలయ ట్రస్ట్ నిర్ణయిస్తుందని ఆయన ప్రకటించారు. న్యాయ పోరాటం కూడా తుది దశకు చేరుకుందని, తప్పకుండా విజయం సాధిస్తామనే ధీమాను ఆయన వ్యక్తం చేశారు. కోర్టు తీర్పు నేపథ్యంలో కాశీ విశ్వనాథ ఆలయాన్ని ఎవరైనా సందర్శించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.. ఈ కేసు వ్యాస్ కుటుంబానికి సంబంధించింది. 1993 వరకు నేల మాలిగలో వారు పూజలు చేసేవారు. అయితే గతంలో ఆ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశంతో అక్కడ పూజలు నిలిపివేతకు గురయ్యాయి. అప్పట్లో ఆందోళనలు చేసినప్పటికీ అప్పటి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. తాజాగా కోర్టు ఇచ్చిన తీర్పుతో తిరిగి పూజలు ప్రారంభం కానున్న నేపథ్యంలో హిందువుల్లో సంబరాలు మిన్నంటుతున్నాయి.ఇక వారణాసి కోర్టు తీర్పు నేపథ్యంలో.. దానిని హైకోర్టులో సవాల్ చేస్తామని జ్ఞానవాపి మసీద్ కమిటీ ప్రకటించింది. అంతేకాదు జిల్లా కోర్టు ఆదేశాలను అలహాబాద్ హైకోర్టులో సవాల్ చేస్తామని అంజుమన్ ఇంతే జామియా మసీద్ కమిటీ ప్రకటించింది. అదే దీనిని వ్యతిరేకిస్తూ హిందువుల తరపున న్యాయవాది విష్ణు జైన్ అలహాబాద్ హైకోర్టు ముందు తమ వాదనలు వినిపించాలని కేవియట్ దాఖలు చేస్తారని తెలుస్తోంది. మరోవైపు జ్ఞాన వాపి మసీదు కేసులో తదుపరి విచారణను వారణాసి కోర్టు ఫిబ్రవరి 6కు వాయిదా వేసింది. కాగా జ్ఞాన వాపి కేసు కు సంబంధించి వారణాసి కోర్టు ఇచ్చిన తీర్పును హిందూ సంఘాలు అయోధ్యతో పోల్చుతున్నాయి. అయోధ్య విషయంలో రామ మందిరం నిర్మాణానికి సంబంధించి అంతకుముందు కూడా కోర్టు ఇలాగే తీర్పు ఇచ్చిందని.. ఆ తర్వాత హిందూ సంఘాలు, హిందూ సంఘాల తరఫున న్యాయవాది వాస్తవాలను వివరించడంలో కోర్టును ఒప్పించగలిగారని.. దానివల్ల అయోధ్య వివాదానికి తెరపడిందని.. ప్రస్తుతం జ్ఞాన వాపి కేసు విషయంలోనూ అలాంటి పరిణామాలు జరుగుతున్నాయని.. త్వరలో ఇక్కడ కూడా అయోధ్య లాంటి నిర్మాణాన్ని చూస్తామని.. కాశీ విశ్వనాథుడి కోసం నంది ఆత్రుతగా ఎదురు చూస్తున్నదని హిందూ సంఘాలు అంటున్నాయి.

# పెద్దపల్లి ఎంపీ సీటు ఎవరికి






కరీంనగర్, ప్రభాతసూర్యుడు : టీఆర్ఎస్‌లో పెద్దపల్లి ఎంపీ సీటుపై రాజకీయంగా ఉత్కంఠ రేపుతోంది. పెద్దపెల్లి ఎంపీ బరిలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ దిగుతారని ప్రచారం జరుగుతుంది. వెంకటేష్ నేతకు ఈసారి గెట్ గ్యారెంటీ లేదు అంటున్నాయి పార్టీ వర్గాలు. దీంతో కొప్పుల ఈశ్వర్ కు టికెట్ ఇస్తే వెంకటేష్ పోటీ నుంచి తప్పుకుంటారు అంటున్నాయి. పెద్దపల్లి టికెట్‌ను త్వరలో ఫైనల్ చేయనుంది బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం.పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి ఈసారి ఎవరు దిగబోతున్నారని ఆసక్తికరంగా మారింది. పెద్దపల్లి టీఆర్ఎస్ కు సంబంధించి సిట్టింగ్ ఎంపీ స్థానాన్ని మార్చబోతునాన్నరని ఇప్పటికే పార్టీ వర్గాల్లో చర్చ మొదలైంది. అయితే ఈ నేపథ్యంలోనే సిట్టింగ్ ఎంపీ అయినటువంటి వెంకటేష్ నేతకు కాకుండా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను బరిలోకి దింపబోతున్నారని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతుంది. ఈ నేపథ్యంలో సిట్టింగ్ ఎంపీ ఉన్నటువంటి వెంకటేష్ నేత ఇలాంటి నిర్ణయం తీసుకోబోతున్నారు. రాజకీయపరంగా ఓవైపు పార్టీ తీసుకున్నటువంటి నిర్ణయానికి కట్టుబడి ఉంటారా లేదా మరొక పార్టీ నుంచి ఎంపీగా బరిలోకి దిగుతారా లేకపోతే ప్రస్తుతం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కి ప్రత్యర్థిగా నిలబడబోతున్నారా అన్న విషయం ఆసక్తికరమైన చర్చగా మారింది. ప్రస్తుతం సిట్టింగ్ ఎంపీగా ఉన్న వెంకటేష్ నేత మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పార్టీలో గురు శిష్యులుగా అనుబంధంగానే పార్టీలో కొంతమంది నేతలు కొనియాడుతుంటారు. 2018 ఎన్నికల్లో చెన్నూరు ఎమ్మెల్యేగా వెంకటేష్ నేత పోటీ చేయడం జరిగింది ఆ సమయంలో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి పరాజయం పాలయ్యారు. అనంతరం వెంకటేష్ నేత రాజకీయ పరిణామాలతో బీఆర్ఎస్ గూటికి చేరారు అప్పటి పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపెల్లి ఎంపీగా పోటీ చేశారు విజయం సాధించడం జరిగింది.

ఆ తర్వాత ఎంపీ గానే కొనసాగుతున్నప్పటికీ తనకంటూ ఇమేజ్ క్యాడర్ సంపాదించుకోకపోవడం పెద్దపెల్లి నియోజకవర్గంలో చాలావరకు పరిచయం లేకపోవడంతో వెంకటేష్ నేతకు మైనస్ గా మారిందని చర్చ సాగుతోంది ఈ నేపథ్యంలోనే సిట్టింగ్ ఎంపీ స్థానాన్ని మార్చాలని పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకున్నట్లుగా సమాచారం అందుతుంది దీంతో బలమైన నాయకుడు అయినటువంటి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు ఈసారి అవకాశం కల్పించే విధంగా అధిష్టానం నిర్ణయం తీసుకున్నట్లుగా చర్చ సాగుతుంది.మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కార్మిక నాయకుడిగా రాజకీయ రంగ ప్రవేశం ప్రవేశం జరిగింది. మేడారం నియోజకవర్గం కావచ్చు ధర్మపురి నియోజకవర్గం పార్లమెంటు పరిధిలోని చాలా ప్రాంతాల్లో పర్యటించారు. మంత్రి కాక కూడా కొనసాగించారు కార్మిక వర్గంలో బలమైన పట్టున్న నాయకుడిగా కొప్పుల ఈశ్వర్ కు పేరు ఉంది. ఇవన్నీ కూడా కొప్పులకు మైలేజ్ అనుకూలించే అవకాశం ఉండడంతో అందుకే కొప్పుల ఈశ్వర్ ఈసారి బరిలోకి దింపాలని వీఆర్ఎస్ అధిష్టానం నిర్ణయం తీసుకుందని తెలుస్తుంది. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ బిజెపికి బలమైన అభ్యర్థి లేక పోవడం మరొకసారి విజయం సాధించాలని బీఆర్ఎస్ నేత కేసిఆర్ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ఈ నేపథ్యంలో కొన్ని స్థానాలు మార్పు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అందుకే పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిని మార్చేందుకు అధినేత కేసిఆర్ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తుంది. అందుకే బలమైన అభ్యర్థి కొప్పుల ఈశ్వరుని బరిలోకి దించనున్నట్టు తెలుస్తుంది మారిన ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఒకవైపు బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ బరిలోకి దిగితే బిజెపి కాంగ్రెస్ ఎవరిని బరిలోకి దింపుతారనే విషయమైతే సస్పెన్స్‌గా మారింది.

## గంజాయి స్మగ్లింగ్‌లో ఆంధ్రా పోలీసులు



మేడ్చల్, ప్రభాతసూర్యుడు : గంజాయి స్మగ్లింగ్ చేస్తూ సైబరాబాద్ బాలానగర్ టాస్క్ ఫోర్స్ పోలీస్ లకు ఇద్దరు ఆంధ్రా పోలీసులు దొరికిపోయారు. శుక్రవారం ఉదయం బాచుపల్లి లో గంజాయి అమ్మడానికి ఇద్దరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం అందుకున్న ఎస్వోటీ బాలానగర్ పోలీసులు అనుమానం తో ఒకమారుతి ఈకో వాహనాన్ని పట్టుకున్నారు. దాంటో పరిశీలించగా 22 కేజీల గంజాయి, 11 పాకెట్స్ లో లభించింది. గంజాయి విలువ 8 లక్షలు. వాహనంలో ఉన్న వ్యక్తులను విచారించగా కాకినాడ లోని మూడవ బెటాలియన్ ఏపీఎస్పీ కి చెందిన ఒక హెడ్ కానిస్టేబుల్, ఒక కానిస్టేబుల్ అని తెలిసింది. వీరు గంజాయి స్మగ్లింగ్ లో పెద్ద మొత్తం లో డబ్బు సంపాదించవచ్చు అనే ఆశ తో రంగంలోకి దిగారు. ఆరోగ్యం బాగాలేదు అనే మిష తో సెలవు పెట్టి మొదటి సారిగా గంజాయి స్మగ్లింగ్ చేస్తూ పట్టుబడటం జరిగింది. బాచుపల్లీ పోలీస్ స్టేషన్ లో విచారణ జరుగుతుంది.

## 'నాకు ప్రాణహాని ఉంది'

### పోలీసులకు డా.వైఎస్ సునీత ఫిర్యాదు



హైదరాబాద్, ప్రభాతసూర్యుడు : మాజీ మంత్రి దివంగత వైఎస్ వివేకానంద రెడ్డి కుమార్తె డాక్టర్ సునీత తనకు ప్రాణహాని వుందని పోలీసులకు పిర్యాదు చేసారు. సైబర్ క్రైమ్స్ డీసీపీ శిల్పవల్లి మాట్లాడుతూ డాక్టర్ వైయస్ సునీత సైబర్ క్రైమ్ లో పిర్యాదు చేశారు. తనకు ప్రాణ హాని ఉంది అని పిర్యాదు చేశారు. ఈ మధ్యకాలంలో కొందరు ఫేస్ బుక్‌లో చంపుతాం అని పోస్టులు పెడుతున్నారని పిర్యాదు చేశారు. ఆ పోస్టులను ప్రస్తావిస్తూ ఫిర్యాదు చేశారు. పోస్టులు పెట్టిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. లేపేస్తాం అని అర్థం వచ్చే విధంగా పోస్టులు ఉన్నాయని ఆమె ఫిర్యాదు చేశారు. ఈ తరహా బెదిరింపులు ఎక్కువ అవుతున్నాయి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారని వెల్లడించారు.



## మంథని మున్సిపాలనపై అవిశ్వాసం

మంథని, ప్రభాతసూర్యుడు : మంథని మున్సిపల్ చైర్మన్, వైస్ ఛైర్మన్ పై కౌన్సిలర్ లు అవిశ్వాసం ప్రకటించారు. 13మంది కౌన్సిలర్ లకు గాను 9 మంది కౌన్సిలర్ లు అవిశ్వాసం ప్రకటించి స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ అరుణ శ్రీకి 9మంది సంతకాలతో అవిశ్వాస తీర్మాన పత్రాన్ని అందజేశారు.

# రూ.29కి కిలో!

- అందుబాటులోకి భారత్ రైస్
- త్వరలో అందించనున్న సర్కారు
- చౌకధరకే బియ్యం పంపిణీకి కసరత్తు






హైదరాబాద్, ప్రభాతసూర్యుడు : ధరల పెరుగుదలను అరికట్టేందుకు వచ్చే వారం నుంచి భారత్ రైస్ చౌరవ కింద సబ్సిడీ ధాన్యాన్ని రిటైల్ అవుట్‌లెట్ల ద్వారా విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. రిటైల్ అవుట్‌లెట్ల ద్వారా కిలో బియ్యాన్ని రూ. 29కి విక్రయించే అధికారిక నిర్ణయం వచ్చే రెండు రోజుల్లో ప్రకటించనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం బియ్యం ధరలు ఆకాశన్నంటుతున్నాయి. రిటైల్ మార్కెట్‌లో సన్నబియ్యం రూ. 50 నుంచి 60 వరకు పలుకుతుంది. ఈ నేపథ్యంలోనే కేంద్రం బియ్యం ధరలను నియంత్రించేందుకు చర్యలు ప్రారంభించింది. భారత్ రైస్ ను కేవలం రూ.29కి విక్రయించేందుకు సన్నాహాలను ప్రారంభించింది. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎగుమతులు, బహిరంగ మార్కెట్ అమ్మకాలపై నియంత్రణలు ఉన్నప్పటికీ.. అధికంగా ఉన్న భారీ వినియోగ బియ్యం రకాల రిటైల్ ధరలను తగ్గించేందుకు ప్రణాళిక రూపొందించనుంది. బియ్యం ధరల సమస్య ఆందోళనకరంగానే ఉంది. ఆశాజనక భారత్ రైస్ చౌరవ ధరలను తగ్గించడంలో కొంత ప్రభావం చూపవచ్చని అధికారవర్గాలు తెలిపాయి. రికార్డు స్థాయిలో ఉత్పత్తి, ఎఫ్‌సీఐ వద్ద పుష్కలంగా నిల్వలు, ధాన్యం ఎగుమతులపై పలు పరిమితులు, సుంకాలు విధించినప్పటికీ దేశీయంగా బియ్యం ధరలు భారీగా పెరిగాయని ఓ అధికారి తెలిపారు.ప్రస్తుతం, ప్రభుత్వం భారత్ దాల్ కేజీ రూ. 60, భారత్ ఆటా (పిండి) కేజీ రూ.27.5గా సబ్సిడీ ధరలకు విక్రయిస్తోంది. అదనంగా ఎఫ్‌సిఐ ఇప్పటివరకు తన మిగులు స్టాక్‌ల నుంచి బహిరంగ మార్కెట్ విక్రయ పథకం కింద 7 మిలియన్ టన్నుల గోధుమలను బల్క్‌గా కొనుగోలు దారులకు విక్రయించింది. అయితే, భారత్ రైస్ కింద.. ఎఫ్సీఐ వద్ద దాదాపు 0.45 ఎంటి నాన్-ఫోర్టిఫైడ్ రైస్ స్టాక్‌ను రైతుల సహకార సంస్థ నాఫెడ్, నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ , కేంద్రీయ భాండార్స్ వంటి ఏజెన్సీల ద్వారా రిటైల్ విక్రయాల కోసం మొదటగా అందించనున్నట్లు సమాచారం. జూలై, 2023 నుండి ఎఫ్సీఐ ప్రస్తుత సంవత్సరానికి 5 ఎంటి కేటాయింపులకు వ్యతిరేకంగా ఇప్పటివరకు వారపు ఇ-వేలం ద్వారా 0.16 ఎంటి బియ్యాన్ని మాత్రమే విక్రయించగలిగింది. డిసెంబర్‌లో రిటైల్ బియ్యం ధరలు 12.33% పెరిగాయి. అక్టోబర్ 2022 నుండి బియ్యం ధరలు పెరిగిన స్థాయిలో ఉన్నాయి. ఎఫ్సీఐ స్టాక్ నుండి మిగులు బియ్యాన్ని బహిరంగ మార్కెట్‌లో విక్రయించడానికి ప్రభుత్వం ప్రయత్నించినప్పటికీ ఇది జరిగింది.ప్రభుత్వం తెల్ల బియ్యం ఎగుమతులను నిషేధించింది. దేశీయ సరఫరాలను మెరుగుపరచడానికి గత సంవత్సరం పార్-బాయిల్డ్ రైస్‌పై 20% ఎగుమతి సుంకాలను విధించింది. ప్రస్తుతం, ఎఫ్‌సిఐ 19.54 మెట్రిక్ టన్నుల బియ్యం నిల్వలను కలిగి ఉంది. మిల్లర్ల నుండి స్వీకరించదగిన 37 మెట్రిక్‌టన్నులు మినహాయించి. జనవరి 1కి 7.61 ఎంటి బఫర్‌కు వ్యతిరేకంగా బియ్యం స్టాక్ ఉంది.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215